GOLCONDA TIMES NEWS

# గోల్కొండ టైమ్స్

Regd. by Govt of India
No.UDYAM-TS-20-0003208

www.golcondatimes.com | శుక్రవారం 13, మార్చి 2026 | పేజీలు : 04

### ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడులు

ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల బడి వేళలు

పాఠశాల విద్యాశాఖ ప్రకటన 02



# విచారణకు రండి..

## ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితకు సీబీఐ నోటీసులు




- ఈ నెల 16న ఢిల్లీ హైకోర్టుకు రావాలని సూచన
- హైదరాబాద్ లోని ఆమె ఇంట్లో నోటీసులు అందజేసిన అధికారులు
- గతనెల 27న క్లీన్ చిట్ ఇచ్చిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- ఇప్పటికే ఐదున్నర నెలలు తిహార్ జైలులో ఉన్న కవిత

02





# అవును.. వాళ్లు పార్టీ మారలేదు

- ఇక ఈ పిటిషన్‌పై విచారణ అనవసరం
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు క్లీన్ చిట్
- అసెంబ్లీ స్పీకర్ నిర్ణయంపై ఏకీభవం
- వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ
- పది మంది ఎమ్మెల్యేలకు ఊరట
- తీర్పు కాపీలను.. ఫిర్యాదుదారులకు రెండు రోజుల్లో ఇవ్వాలని ఆదేశం

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వివాదానికి తెర పడింది. ఫిరాయింపుల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలందరికీ దేశ అత్యున్నత న్యాయస్థానం క్లీన్‌చిట్ ఇచ్చింది. ఎమ్మెల్యేల అనర్హతపై ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయంతో ఏకీభవించింది. ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. దీంతో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పది మంది ఎమ్మెల్యేలకు భారీ ఊరట లభించింది. మరోవైపు ఈ క్రమంలోనే స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. 2023లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి.

దీనిపై బీఆర్ఎస్ పార్టీ స్పీకర్, సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ఫిరాయింపుల పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సుప్రీంకోర్టు గడువు విధించడంతో.. ఈ నెల 11న స్పీకర్ తన తుది నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ క్రమంలో పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు. ఆ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ.. తాజాగా మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన తమ పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై సుదీర్ఘంగా విచారణ చేపట్టిన జస్టిస్ సంజయ్ కరోల్ నేపథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం తుది తీర్పు ఇచ్చింది. సుప్రీంలో ఈ కేసు విచారణ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి ఇప్పటికే దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ జరిపారని కోర్టుకు నివేదించారు. వాటిపై తగిన నిర్ణయం తీసుకుని.. ఎమ్మెల్యేలకు క్లీన్‌చిట్ ఇచ్చిన విషయాన్ని సింఘ్వీ కోర్టుకు విన్నవించారు. ఎమ్మెల్యేల...

మిగతా 4లో...

# 500 మల్టీనేషనల్ కంపెనీలు తెస్తాం

- కంపెనీలకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- సంస్థల రక్షణ బాధ్యత సర్కార్‌దే
- నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే నగరానికి హాలీవుడ్ వచ్చినట్లే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైటెక్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో ప్రారంభం
- ఆఫీసు నిర్మాణానికి భూమి కావాలంటే ఫ్యూచర్ సిటీలో కేటాయించేందుకు సిద్ధమని వెల్లడి

02



# ఓయూకు మహర్దశ

**వర్సిటీ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు**

- సిద్ధమవుతోన్న రూట్ మ్యాప్
- ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణకు ఐకాన్
- నిధులు మంజూరు చేయడం అభినందనీయం
- అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



# ప్రభుత్వ లక్ష్యసాధనలో భాగస్వాములుకండి

- త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీసుల పాత్ర కీలకం
- పోలీస్ శాఖలో దశలవారీగా వినియోగంలో ఎలక్ట్రిక్ వాహనాలు
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని చెప్పారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి హోంశాఖ, పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు

మిగతా 2లో...



# గ్యాస్ పై ఆందోళన వద్దు

03

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై గళమెత్తుతా

- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తా
- సంస్థతో పాటు ఉద్యోగులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది
- జీరో టికెట్ భారం గత రెండేళ్లుగా సంస్థపైనే మోపుతున్నారు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- తమ సమస్యలపై వినతిపత్రం అందజేసిన టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు

02



# దళిత వాదంతోనే కాంగ్రెస్ ఆవిర్భావం

- కాంగ్రెస్ పాలనలో దళితులకు, ఆదివాసీలకు, బీసీలకు సముచిత స్థానం
- కష్టకాలంలో కాంగ్రెస్ కు అండగా నిలిచారు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్ పర్సన్ గా మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

03

# ఓయూకు మహర్దశ

- వర్సిటీ అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లు
- సిద్ధమవుతోన్న రూట్ మ్యాప్
- ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణకు ఐకాన్
- నిధులు మంజూరు చేయడం అభినందనీయం
- అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్ గా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లతో రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రఖ్యాత విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ఉండడం మనకెంతో గర్వకారణమని చెప్పారు. అంతటి పేరెన్నికగన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో ఆయన నిర్మాణ్–26 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు.అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి ఏకంగా రూ. వెయ్యి కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు.

అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి... దానికనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి విశ్వవిద్యాలయంలో అవసరమైన అధ్యాపకుల పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఇక్కడి నుండి ఎంతో మేధో సంపద ఉత్పత్తి అయిందని ఆ మేధస్సు ప్రపంచ స్థాయిలో అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అన్నారు. గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవు లు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అలాంటి విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అగ్ర భాగాన నిలుచోవడమే కా కుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కుడా భాగస్వామ్యం కావాలని ఆయన ఉద్బోధించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీరింగ్ విభాగం ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. నిజాం సాగర్,నాగార్జున సాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టులతో పాటు ఎస్.ఎల్.బి.సి,దేవాదుల వంటి ఆధునిక ప్రాజెక్టులు ఇంజినీరింగ్ ప్రతిభకు అద్దం పడుతున్నాయన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగ ము విద్యార్థులకు ప్రాక్టికల్స్ పాఠాలుగా ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్ లో స్థిరమైన అభివృద్ధి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,జలవనరుల సమగ్ర నిర్వహణ తో పాటు చెక్ డ్యామ్ ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఇంజినీర్లు ప్రాజెక్టుల నిర్మాణాలకు మాత్రమే పరిమితం కాకుండా వాటి భద్రత,నిర్వహణ బాధ్యతలు కుడా ఇంజినీర్లకు ఉంటాయన్నారు. నిర్మాణ్–26 వంటి సాంకేతిక సదస్సులు విద్యార్థులకు పరిశోధన,సృజనాత్మక తాను పెంపొందించే వేడికలని ఆయన చెప్పారు. మన నిర్మాణాలు కేవలము కట్టడాలకే పరిమితము కా కుండా ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు దోహద పడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధించారు.

# 500 మల్టీనేషనల్ కంపెనీలు తెస్తాం

- దిగ్గజ కంపెనీలకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- కంపెనీలకు రక్షణ సర్కార్ బాధ్యత
- నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే నగరానికి హాలీవుడ్ వచ్చినట్లే
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హైటెక్ సిటీలో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో ప్రారంభం




**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

ప్రపంచంలో ఉన్న ఐదొందల పెద్ద మల్టీనేషన్ కంపెనీలను తెలంగాణ కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆయా కంపెనీలకు అవసరమైన స్థలం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. వ్యాపారం అంటేనే తెలంగాణ.. తెలంగాణ అంటేనే వ్యాపారం అనే స్థాయికి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. విశ్వ నగరంగా మారుతున్న హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి సంస్థలు క్యూ కడుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మౌలిక సదుపాయాలు, ప్రభుత్వాల ప్రోత్సాహకాలు, అనువైన పరిస్థితులు, మానవ వనరులు సహా ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. దీంతో ఎన్నో గ్లోబల్ కంపెనీలు.. హైదరాబాద్‌లో తమ బ్రాంచ్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా.. విదేశీ వేదికలపై హైదరాబాద్ నగరానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ.. ఆయా కంపెనీలను ఆకర్షిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్ సంస్థ వచ్చింది. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే మన నగరానికి హాలీవుడ్ వచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనే ఉందని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేశారు. నెట్‌ఫ్లిక్స్ రాకతో తన కల నిజం కాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. తాను బాల్యంలో ఉన్నప్పటి నుంచే తనకు సినిమాలు అంటే ఎంతో ఇష్టమని సీఎం వివరించారు. ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ కార్యాలయాన్ని తన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సినిమా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని.. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి సినిమాలను తీశారని పేర్కొన్నారు. మద్రాసుకు కేంద్రంగా ఉన్న సినిమా ఇండస్ట్రీని ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర్ రావు.. హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కాలంతో పాటు సినీ ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. నెట్‌ఫ్లిక్స్ సంస్థ తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు విశాలమైన ఆఫీస్ నిర్మించుకునేందుకు కావాల్సిన భూమిని.. కొత్తగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి తమ ప్రభుత్వం రెడీగా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీకి నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను తీసుకురావాలని కోరుతున్నట్లు చెప్పారు.

# ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామాలకు దిశా నిర్దేశం

- సర్పంచ్ పదవి ఎంతో కీలకం
- ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి
- రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రజా ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం



**గోల్కొండ టైమ్స్ నారాయణపేట:**



బాపుజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రక్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక ,మత్స్య ,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు లో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి పాల్గొని ప్రారంభించారు. నారాయణపేట లోని స్థానిక గాయత్రి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 272 మంది సర్పంచులు 72 మంది కౌన్సిలర్లు పాల్గొన్న శిక్షణ కార్యక్రమంలో మంత్రి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్పంచులకు చెక్ పవర్ ఇచ్చి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. సర్పంచ్ పదవి అంటే ఆషామాషీ కాదని ,మున్సిపల్ చైర్మన్ పదవి కూడా ఎంతో కీలకమని తెలిపారు. పుట్టిన ,మరణ ధ్రువీకరణ పత్రం అందజేసే సర్పంచ్, చైర్మన్ పదవులు ఎంతో కీలకమని అన్నారు. మనం పుట్టిన ప్రాంతానికి సేవ చేసే అవకాశం దొరకడం గొప్ప అదృష్టమని సర్పంచ్ లకు హితోపదేశం చేశారు. తాను సర్పంచ్ నుండి మంత్రి స్థాయికి ఎదిగానని తెలిపారు. మన గ్రామాలను అభివృద్ధి చేసి పది తరాల వరకు గుర్తుండిపోయేలా చైర్మన్ లు, సర్పంచ్ లు పనిచేయాలన్నారు. 99 రోజులు ఈ కార్యక్రమం లో పలు అంశాలను చేర్చడం జరిగిందని మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని తెలిపారు. గ్రామాలకు ఏ అవసరం ఉన్నా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. మన ప్రాంత వాసి అయిన ముఖ్యమంత్రి ఉన్నందున ఈ గడ్డ అంతా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. 5 వేల కోట్ల తో మక్తల్ –నారాయణపేట –కొడంగల్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఎకరానికి 20 లక్షలు ఇచ్చి భూ నిర్వాసితులను ఈ ప్రభుత్వం ఆదుకున్నదని మంత్రి వెల్లడించారు. వరికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి, పండిచిన పంటను సన్న బియ్యంగా మార్చి రేషన్ షాపుల ద్వారా పేదలకు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. సంక్షేమ పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్ టీ సి అద్దె బస్సుల నిర్వహణ తో వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల, డ్రగ్స్ పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. 25 కోట్ల రూపాయలతో స్టేడియం నిర్మాణం కొరకు మంజూరు చేస్తాం అని మంత్రి వాకిటి శ్రీహరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణిందర్ రెడ్డి, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, నారాయణపేట జిల్లా లోని మున్సిపల్ చైర్మన్లు , వైస్ చైర్మన్లు, సర్పంచ్లు ,కౌన్సిలర్లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలపై గళమెత్తుతా

- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తా
- అటు సంస్థకు ఇటు ఉద్యోగులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది
- జీరో టికెట్ భారం గత రెండేళ్లుగా సంస్థపైనే మోపుతున్నారు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- తమ సమస్యలపై వినతిపత్రం అందజేసిన టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ



**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటోన్న సమస్యలు, పాలకుల వ్యతిరేక విధానాలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. కార్మికుల పక్షా న నిలబడి, వారి సమస్యలను సభ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీకి, కార్మికులకు అన్యాయం చేస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకవైపు ప్రభుత్వంలో విలీనం చేసి సంస్థను కాపాడుకోవాలని కార్మికులు పోరాడుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం ఒక్కో విభాగాన్ని ప్రైవేటీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హరీశ్ రావును కలిసిన టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు కార్మిక సంఘ నేత లకు హామీ ఇచ్చారు. కాలుష్య నియంత్రణ పేరుతో ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కార్పొరేట్ శక్తులకు అప్పగించిన ప్రభుత్వం వారికే సబ్సిడీలు ఇస్తూ ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. జీరో టికెట్ అమలు కోసం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు అరకొర నిధులు చెల్లించి చేతులు దులుపుకోవడం శోచనీయమన్నారు. గత రెండేళ్లుగా ఈ పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని ఆర్టీసీ పైనే మోపడంతో సంస్థ ఆర్థికంగా కుదేలవుతోందన్నారు. సంస్థ ఉద్యోగులకు ఇప్పటికీ రెండు పీఆర్సీలు పెండింగ్‌లో ఉన్నాయన్న హరీశ్ రావు 2025 పీఆర్సీ సైతం అమలుకు నోచుకోకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినప్పటికీ... ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 'అపాయింటెడ్ డే' ప్రకటించకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు దక్కాల్సిన పదోన్నతులు, ఉద్యోగ భద్రత, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు వంటి హక్కులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆర్టీసీపై సవతి తల్లి ప్రేమను చూపించకుండా.. తక్షణమే రూ.2,804 కోట్ల బకాయిలను విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పక్షాన బలంగా వినిపిస్తామని చెప్పారు. ప్రభుత్వం మెడలు వంచైనా పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేలా పోరాడుతామని హరీశ్‌రావు ఆర్టీసీ కార్మిక సంఘ నేతలకు హామీ ఇచ్చారు.

## ఈ నెల 16 నుంచి

# ఒంటిపూట బడులు

**బడివేళలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు**

**పాఠశాల విద్యాశాఖ ప్రకటన**

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్ :**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 23 వ తేదీ వరకు ఒంటిపూట బడులు నిర్వహించబోతున్నట్లు విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ప్రకటించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు ఓంటి పూట బడుల నిర్వహణకు సంబంధించి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పాఠశాలలు పని చేస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం అందిస్తారన్నారు. పదోతరగతి పరీక్షా కేంద్రాలు ఉన్న స్కూళ్లు, పరీక్షలు జరిగే రోజుల్లో మాత్రమే మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరుక పని చేస్తాయని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని డీఈవోలను ఆదేశించారు.

# విచారణకు రండి..

- ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితకు సీబీఐ నోటీసులు
- ఈ నెల 16న ఢిల్లీ హైకోర్టుకు రావాలని సూచన
- గతనెల 27న క్లీన్ చిట్ ఇచ్చిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- ఇప్పటికే ఐదున్నర నెలలు తిహార్ జైలులో ఉన్న కవిత

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఊరట లభించిందనుకున్న మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మళ్లీ చట్టపరమైన చిక్కులు మొదలయ్యాయి. ఈ కేసులో కవిత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా సహా 23 మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన అప్పీల్‌పై ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో ఉన్న కవిత నివాసానికి చేరుకున్న సీబీఐ అధికారులు.. ఆమెకు ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన తాజా నోటీసులు అందజేశారు. ఈ నెల 16 న విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. అదే సమయంలో కవిత ఇంట్లో అందుబాటులో లేకపోవడంతో.. నోటీసులను ఆమె భర్త అనిల్ కుమార్‌కు అందజేసి, ఆమె ఎక్కడ ఉన్నారనే వివరాలను ఆరా తీశారు. దీంతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది.

**గతనెల 27న క్లీన్ చిట్**

ఢిల్లీ లిక్కర్ పాలసీలో అవకతవకలు జరిగాయని, 'సౌత్ గ్రూప్' తరపున కవిత కీలక పాత్ర పోషించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థలు విచారణ జరిపాయి. ఈ క్రమంలో గతనెల 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సహా 23 మందిని ఈ కేసు నుండి విముక్తి కల్పిస్తూ క్లీన్‌చిట్ ఇచ్చింది. అయితే, ఈ తీర్పును సీబీఐ హైకోర్టులో సవాలు చేయడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది.

**ఐదున్నర నెలలు తిహార్ జైలులో కవిత...**

మార్చి 15, 2024న హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించి, సాయంత్రం వేళ ఆమెను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. తొలుత ఈడీ కస్టడీలో, ఆ తర్వాత సీబీఐ అరెస్ట్ చేయడంతో కవిత సుమారు ఐదున్నర నెలల పాటు తిహార్ జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత సుప్రీంకోర్టు ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుతో ఊపిరి పీల్చుకున్న కవితకు.. సీబీఐ హైకోర్టును ఆశ్రయించడం కొత్త తలనొప్పిగా మారింది. ఛార్జిషీట్‌లో పేర్కొన్న ఆధారాలను మరోసారి పరిశీలించాలని, కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని సీబీఐ పట్టుబడుతోంది.

# ప్రభుత్వ లక్ష్యసాధనలో భాగస్వాములుకండి

**మొదటి పేజీ తరువాయి**

వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వొద్దన్నారు. ప్రతి కదలిక పోలీసుల కను సన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోం శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగాపోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుందన్న భట్టి.. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేయాలన్నారు. అందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలన్నారు. దానికి అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని భట్టి అభిప్రాయపడ్డారు. ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు సూచిం చారు. క్యూర్, ప్యూర్ తో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రేర్ (రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ) సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. రేర్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీల (ఎంఎస్ ఎంఈ) ను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. ఎంఎస్ ఎంఈల ద్వారా రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం ఎంఎస్ఎంఈ అన్నారు. 41 జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీవీ ఆనంద్,తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాలు సంస్థ ఎండి శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# మహిళలు స్వయం వృద్ధి సాధించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**గోల్కొండ టైమ్స్, ఖమ్మం**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సర్వమతాలకు చెందిన ప్రజల క్షేమం ఆకాంక్షిస్తూ, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలియజేశారు. కూసుమంచిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలతో కలిసి రంజాన్ తోఫాలను మంత్రి పొంగులేటి పంపిణీ చేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి సంఘాలకు చెందిన మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ప్రజలంతా అల్లాహ్ ను విశ్వసిస్తారు.. వారిలో తాను కూడా ఒకరినని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలోని మైనారిటీ ఆడబిడ్డల ఆర్థిక స్వావలంబన కోసం 200ల కుట్టు మిషన్లను అందిస్తోందని తెలిపారు.

వారిలోని నైపుణ్యం వంటింటికే పరిమితం కాకుండా కుటుంబ పోషణలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించేందుకు మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మైనారిటీ కుటుంబాలు వందకు వంద శాతం ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు.



# సాధికారత దక్కేవరకు బీసీ మహిళలు పోరాడాలి




- మహిళా బిల్లులో బీసీ సబ్ కోట కల్పించకపోతే పార్లమెంటు ను ముట్టడిస్తాం
- మహిళా బిల్లులో అన్ని వర్గాల మహిళలకు ప్రాతినిధ్యం దక్కాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

చట్టసభలలో అన్ని వర్గాల మహిళలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పించే వరకు పోరాడి సాధించాలని, అప్పుడే మహిళా సాధికారత లభిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నేడు హైదరాబాదులోని బీసీ మహిళా సంక్షేమ సంఘం, బీసీ ఉద్యోగుల మహిళా సంఘం సయుంక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో మహిళా దినోత్స వాన్ని బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే జీవితా న్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లును ఆమోదించిన కేంద్ర ప్రభు త్వం అన్ని వర్గాల మహిళలకు అందులో సబ్ కోట కల్పించకపోవడం చాలా అన్యాయం అన్నారు.

మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట లేకపోవడం మూలంగా మహిళా బిల్లు అమలు జరిగిన అగ్రకుల నాయకులు కుర్చీలలో వారి కుటుంబ సభ్యులు మాత్రమే మహిళా బిల్లు పేరుతో చట్టసభలోకి అడుగు పెడతారన్నారు. మహిళా బిల్లు బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలకు జనాభా దామాషా ప్రకారం సబ్ కోట కల్పించినప్పుడే మహిళా బిల్లు కు సంపూర్ణ సాధికారత లభిస్తుందని ఆయన వెల్లడించారు. బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమ లు మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం పోరాడుతూనే మీకు ఒక వైపు పోటీ ప్రపంచం పురుషులతో సమానంగా ఎదగడానికి సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని, ఆత్మవిశ్వాసం, రాజకీయ లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రస్తుతం జరిగే పార్లమెంటు సమావేశాలలో మహిళా బిల్లుపై ప్రత్యేకంగా చర్చించి మహిళా బిల్లులో బీసీ మహిళకు సబ్ కోట కల్పించాలని ప్రధాని నరేం ద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. లేకుంటే పార్లమెంట్ ముట్టడి చేపడతామని వారు హెచ్చరించారు. మహిళా దినోత్సవం సంద ర్భంగా వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 40 మంది మహిళ నేతలకు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ చైర్మన్ డాక్టర్ రమణ నాయక్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, బీసీ మహిళ నేతలు రాధా రాణి, తారకేశ్వరి, జ్యోతి, సమతా యాదవ్, సంధ్యారాణి, సుజాత, ఉమాదేవి, మీనా, సరిత, విజయ లక్ష్మి, రేణుక, తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్ల కోసం కోటి 25 లక్షలు మంజూరు

**కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి**

**గోల్కొండ టైమ్స్, హత్నూర**



నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని హత్నూర మండలానికి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణం కో సం కోటి 25 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు.మండలానికి సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**గోల్కొండ టైమ్స్, నర్సాపూర్**



ప్రజాపాలనలో భాగంగా నర్సాపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని న లంద పాఠశాల, మండల పరిధిలోని కాగజ్ మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు జరగ బోయే పరీక్షలకు ఏవిధంగా చదువుకొని పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి అనే అంశంపై ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే మొదటి మెట్టు పదవ తరగతి నుండే ప్రారం భం కావున ప్రతి విద్యార్థిని విద్యార్థులు తమ తమ భవిషత్తు దృష్టిలో ఉంచుకొని శ్రద్ధగా చదివి అటు పాఠశాల ఉపాధ్యాయులకు ఇటు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా విద్యార్థులు , యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.అనంతరం రోడ్డు భద్రతపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగన్నాథం ,పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిలు వెంటనే చెల్లించండి

**వడ్డీపై 90 శాతం రాయితీ పొందండి : కమిషనర్ ఆర్ వి కర్ణన్**

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**




హైదరాబాద్ నగరవాసులకు గ్రేటర్ హైదరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అదిరిపోయే శుభవార్త చెప్పింది. పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను చెల్లించే వారికి భారీ ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' (ఓటీఎస్) పథకాన్ని ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) సంబంధించి బకాయి ఉన్న పన్నును ఈనెల 31వ తేదీలోగా చెల్లిస్తే, వడ్డీపై ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించింది. బకాయిల్ని www.ghmc.gov.in, స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు MY GHMC యాప్ ద్వారా నగదు జమ చేయవచ్చని తెలిపింది. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి పెనాల్టీల భారం నుంచి తప్పించుకోవాలని, తద్వారా నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గడువు ముగిసిన తర్వాత పాత బకాయిలపై పూర్తిస్థాయి వడ్డీ వసూలు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# 15 ఏండ్లు కాంగ్రెస్‌దే అధికారం

**సర్పంచులు బాధ్యతతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**గోల్కొండ టైమ్స్, నల్గొండ**

తెలంగాణలో మరో పదిహేనేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోమటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుం బ పాలన తప్ప ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రజా పాలన మొదలైందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఉచిత కరెంటు బిల్లు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లు వివరించారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలన్న మంత్రి.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న సర్పంచులు నేరుగా కలెక్టర్‌ను తనను కలవచ్చని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి భరోసా ఇచ్చారు.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్ సురక్షితమైంది

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ

**గోల్కొండ టైమ్స్, నర్సాపూర్**

మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం బాలికలకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్‌పివి వ్యాక్సిన్ టీకా గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు ఎంతో సురక్షితమైందన్నారు.బాలికల ఆరోగ్య సంరక్షణ లో వ్యాక్సిన్ టీకా ఎంతో కీలకంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కావున 14,15 సంవత్సరాల బాలికలు వ్యాక్సిన్ టీకా తప్పకుండా వేయి ఎంచుకోవాలని ఆమె సూచించారు, ఆరోగ్య సంరక్షణ లో వ్యాక్సిన్ టీకా ఎంతో కీలకంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ లక్ష్మీ రాజు యాదవ్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సాగుకు 24 గంటల విద్యుత్ అబద్ధం

- రైతులకు అందుతోంది 12 గంటలే
- కేసీఆర్ హయాంలో 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేశాం
- మాజీ మంత్రి హరీశ్ రావు
- కోహిర్ మండలం దిగ్వాల్ సబ్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**




రాష్ట్రంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది అబద్ధమని, వాస్తవానికి కేవలం 12 గంటల కరెంట్ మాత్రమే అందుతున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. గురువారం కోహిర్ మండలంలోని దిగ్వాల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి లాగ్‌బుక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని అబద్ధలాడుతున్నారని చెప్పారు. లాగ్‌బుక్‌లను పరిశీలిస్తే కేవలం 13 గంటల విద్యుత్ సరఫరా మాత్రమే నమోదైందన్నారు. అందులో కూడా ఎల్‌సి, లైన్ బ్రేక్, ట్రిప్పింగ్ వంటి సమస్యలు తీసేస్తే రైతులకు 12 గంటల కరెంట్ కూడా సరిగ్గా అందడం లేదని ఆరోపించారు. గత కొద్ది రోజులుగా కోహిర్ ప్రాంత రైతులు విద్యుత్ సరఫరా సరిగా లేదని తమకు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేశారని హరీశ్ రావు తెలిపారు. రోజుకు ఐదు నుంచి ఆరు సార్లు కరెంట్ ట్రిప్ అవుతుండడంతో పంటలకు నీరు అందడం లేదని రైతులు బాధ ప డుతున్నార ని చెప్పారు. దిగ్వాల్ సబ్‌స్టేషన్ లాగ్‌బుక్ ప్రకారం ఈ నెల 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు త్రీఫేజ్ కరెంట్ నిలిపివేయగా, 11వ తేదీ ఉదయం 3 గంటలకు మాత్రమే మళ్లీ సరఫరా ప్రారంభమైందన్నారు. అంటే దాదాపు 11 గంటల పాటు కరెంట్ నిలిచిపోయిందని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిందన్నారు. కానీ ప్రస్తుతం కేవలం 12 గంటల కరెంట్ మాత్రమే అందుతున్నదని విమర్శించారు. రైతుబంధు, పంటల బీమా, బోనస్ వంటి పథకాలు కూడా అమలు కావడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ రూ.4,900కి ఇచ్చామని హరీశ్ రావు చెప్పారు. ప్రస్తుతం దాన్ని రూ.9,700కి పెంచారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది వ్యవసాయ కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే వెంటనే మార్పులు చేయడం లేదని విమర్శించారు. మూడో డిస్కం ఏర్పాటు చేసి అప్పులను మళ్లించే ప్రయత్నం జరుగుతుందని హరీశ్ రావు ఆరోపించారు. ప్రస్తుతం డిస్కంలపై రూ.55 వేల కోట్ల అప్పులు ఉన్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,647 మంది ఆర్టిజెన్స్ ఆరు నెలలుగా సమ్మె చేస్తున్నారని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. చనిపోయిన ఆర్టిజెన్స్ కుటుంబ సభ్యులకు అర్హతల ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ కనెక్షన్లు విడుదల చేయడంతో పాటు డబ్బులు చెల్లించిన ఇండ్లకు మీటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రైతుబంధు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు తెలిపారు.

# దళిత వాదంతోనే కాంగ్రెస్ ఆవిర్భావం

- కాంగ్రెస్ పాలనలో దళితులకు, ఆదివాసీలకు, బీసీలకు సముచిత స్థానం
- కష్టకాలంలో దళితులు పార్టీకి అండగా నిలిచారు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- టీపీసీసీ ఎస్సీ విభాగ చైర్ పర్సన్ గా మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**



సుదీర్ఘ ఘన. చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దళితవాదంతోనే జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. దేశంలో అన్ని వర్గాలకు ఒకే రకమైన పాలన అందిస్తోన్న హస్తం.. పార్టీలోనూ సమన్యాయం పాటిస్తోందని చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ, సీ, మైనార్టీలకు అండగా హస్తం ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. రెడ్డికి సీఎం, బిసికి పీసీసీ అధ్య క్ష పదవి, దళితులకు డిప్యూటీ సీఎం, స్పీకర్ పద వి, నాలుగు మంత్రి పదవులు కేవలం కాంగ్రెస్ లో మాత్రమే సాధ్యం అన్నారు. 90 ఏళ్ల తర్వాత కుల సర్వే చేసి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. గురువారం గాంధీభవన్ లో జరిగిన మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ టీపీసీసీ ఎస్సీ విభాగ చైర్ పర్సన్ గా పదవి స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బరువైన బాధ్యతను నమ్మకంతో సీఎం తో కలిసి కవ్వంపల్లి సత్యనారాయణపై పెట్టామని చెప్పారు. పీసీసీ బలోపేతం కావాలనే ఉద్దేశ్యం తో కవ్వంపల్లి కి పదవి ఇచ్చినట్లు వివరించారు.

అధిష్టానం నమ్మకాన్ని కవ్వంపల్లి వమ్ము చేయరనే ధీమా పార్టీలో సీనియర్లందరికీ ఉంద న్నారు. రాబోయే ఎన్నికల్లో ఎస్సీ తరపున కవ్వంపల్లికి సూచించిన వారికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇస్తామని పార్టీ అధ్యక్షుడు ప్రకటించారు. దళితు లు క్లిష్ట సమయాల్లో కాంగ్రెస్ కి అండగా నిలిచారని చెప్పారు. అందుకే తమ పాలనలో దళితులకు, ఆదివాసీలకు, బీసీలకు సముచిత స్థా నం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 17 శాతం ఉన్న ఎస్సీలకు 5 ముఖ్యమైన స్థానాలు ఇచ్చామన్నారు. రాబోయే పదవుల పంపకాల్లో ఎస్సీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ దళిత నాయకుడు రాజయ్యను అర్ధరాత్రి డిప్యూటీ సీఎం పదవి నుంచి ఎలా తొలగించారో వివరించారు.

టిపిసిసి ఎస్సి విభాగం చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లేకుంటే తానూ ఎమ్మెల్యే గా లేనన్నారు. ఆయన ఆశీస్సులతోనే ఎస్సి విభాగం చైర్మన్ అయ్యాయన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ప్రస్తుతం రాష్ట్రంలో 19 మంది ఉంటే నలుగురికి రేవంత్ రెడ్డి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. సమాజం పట్ల సామాజిక బాధ్యత, స్పృహ ఉందని సీఎం తనను ప్రోత్సహించారని చెప్పారు. 59 కులాల కు చెందిన ఎస్సిల ను ఏక తాటి పై తీసుకు వచ్చేలా బాధ్యతాయుతంగా పని చేస్తానని చెప్పారు. బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ చేసేందుకు ప్రయత్నం చేస్తానని వెల్లడించారు. దళితులు ఎటు వైపు ఉంటే అదే పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణ లో ప్రతి దళితుడు పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, లక్ష్మీ కాంత్, యెన్నం శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, నాగరాజు, వినోద్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాపై ఆందోళన వద్దు

- గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే ఏజెన్సీలు రద్దు
- సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్
- నేడు ఏజెన్సీలతో మంత్రి సమావేశం

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ లో విక్రయించే ఏజెన్సీలను రద్దు చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో డొమెస్టిక్ గ్యాస్‌కు ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కమర్షియల్ సిలిండర్ల కొరత మాత్రమే ఉందని తెలిసిందని అన్నారు. నేడు గ్యాస్ ఏజెన్సీలతో సమావేశమై రాష్ట్రంలో గ్యాస్ డిమాండ్, సప్లైపై ఆరా తీస్తామని చెప్పారు. గ్యాస్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గురువారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. నేడు ఏజెన్సీలతో జరగనున్న సమావేశంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూసుతామని తెలిపారు. కాగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

## గ్యాస్ బుకింగ్ గడువు పెంపు..

ప్రజలకు కేంద్రం మరోసారి షాకిచ్చింది. వంటగ్యాస్ సిలిండర్ల బుకింగ్ గడువును మరోసారి పెంచింది. ఇప్పటికే పట్టణాల్లో సిలిండర్‌కు, సిలిండర్‌కు మధ్య కనీస గడువును 21 రోజుల నుండి 25 రోజులకు పెంచగా... తాజాగా గ్రామాల్లోనూ ఈ నిబంధనలు విధించింది. గ్రామాల్లో కూడా సిలిండర్‌కు, సిలిండర్‌కు మధ్య కనీస గడువును 25 రోజుల నుండి 45 రోజులకు పెంచింది. ఈ కొత్త నిబంధన, అక్రమ నిల్వలను అరికట్టేందుకు, సరఫరాను క్రమబద్ధీకరించేందుకు అమలులోకి తీసుకొస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు.. దేశవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.60 పెరిగింది. హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వ్యాపార సంస్థలు వినియోగించే కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.115 పెరిగింది. ఈ పెంపు వెంటనే అమల్లోకి రావడంతో వినియోగదారులు అదనపు భారం భరించాల్సి వస్తోంది. హైదరాబాద్‌లో గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర ప్రస్తుతం రూ.965గా ఉంది. ఇతర నగరాల్లో కూడా ధరలు ఇదే విధంగా పెరిగాయి.

# సంక్షేమ పథకాలతో పని లేదు

## నాణ్యమైన విద్య అందిస్తే



**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

- అదే ఆలోచనతో విద్యా విధానంలో మార్పులు తెస్తున్నాం
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి నర్సరీ టు 12 తరగతి విధానం
- వచ్చే ఏడాది తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు
- అల్పాహారం, భోజనం, రవాణా సదుపాయం కల్పిస్తాం
- రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది మహిళల హెల్త్ డేటా నమోదు
- మహిళలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు ఇస్తాం

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**

విద్యను సక్రమంగా అందిస్తే పేదలకు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. చదువే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. అందుకే తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి తొలి ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. గురువారం హైదరాబాద్ లోని కోకాపేట్ లో మెడికవర్ హాస్పిటల్ ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అన్ని వర్గాలకు నాణ్యమైన విద్య ను అందిచాలన్న ఆలోచనతో విద్యా విధానం లో మార్పులు తెస్తున్నట్లు సీఎం తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి నర్సరీ నుంచి 12 తరగతి విధానం తీసుకువస్తామని ప్రకటించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, భోజనం తో పాటు రవాణా సదుపాయం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితం గా లేదా 50 శాతం రాయితీతో రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ఏ ప్రాంతమైనా అక్కడి మహిళల ఆరోగ్యం బాగుంటే కుటుంబం బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది హెల్త్ డేటాను తయారు చేస్తున్నట్లు వివరించారు. 20 ఏళ్ల ఆరోగ్య శ్రీ డేటా ను ఉపయోగించి డేటా తయారు చేస్తున్నామన్న సీఎం త్వరలోనే మహిళలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం క్యాన్సర్ పై ప్రధాన దృష్టి పెట్టిందని చెప్పారు. ఈ అంశంపై అధ్యయనం, లక్ష్యాసాధన కోసమే ప్రముఖ క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయ ను సలహా దారుడిగా నియమించినట్లు సీఎం తెలిపారు. నిరుపేదలకు వరంగా మారిన ఆరోగ్య శ్రీ,, సీఎంఆర్ ఎఫ్ పథకాల కోసం ఇప్పటి వరకు రూ. 1800 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం వెల్లడించారు. తాజాగా ఉస్మానియా, టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వివరించారు. వైద్యం ఖర్చులు సామాన్యులు భరించలేని విధంగా పెరిగిపోయాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగం లో ఉన్న డాక్టర్ లు ఏడాదిలో ఒక నెల ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేయాలని కోరారు. రాష్టంలో కోటి ముప్పై లక్షల కుటుంబాలకు జీవిత బీమా అందించాలని భావిస్తున్నట్లు సీఎం వివరించారు. వైద్యం యాంత్రికం గా ఉండొద్దన్న సీఎం.. మానవత్వం తో కూడిన వైద్య సాయం అందించాలని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు సూచించారు. దేశంలో హైదరాబాద్ నుంచి 40 శాతం ఫార్మా ఉత్పత్తులు నమోదయ్యాయన్నారు. కరోనా వాక్సిన్ ల్లో మూడు మన జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం మనకు గర్వ కారణమన్నారు.



## జర్నలిస్టులకూ క్యాష్‌లెస్ వైద్యం అందించాలి

**సీఎస్ రామకృష్ణారావుకు టీడబ్ల్యూజేఎఫ్, హెచ్‌యూజే వినతి**

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్ :**

రాష్ట్రంలో జర్నలిస్టులకూ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత (క్యాష్‌లెస్) వైద్యం అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే) ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలని వారు కోరారు. ఈ మేరకు గురువారం సెక్రటేరియట్‌లో సీఎస్ రామకృష్ణారావును టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ యాక్టింగ్ ప్రెసిడెంట్ పి.రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, హెచ్‌యూజే అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, కార్యదర్శి బి.జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, కోశాధికారి బి. రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ బయ్యా దామోదర్, జాయింట్ సెక్రటరీ క్రాంతి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై చర్చించి ఆయనకు వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ ఉద్యోగుల కోసం సర్కారు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న 'హెల్త్ కేర్ ట్రస్ట్' పరిధిలోకి జర్నలిస్టులను కూడా తీసుకురావాలని వారు కోరారు. ఉచిత వైద్య సేవలను జర్నలిస్టులకు వర్తింపజేయాలని, ఇందుకోసం అవసరమైన ప్రీమియంను ప్రభుత్వమే బీమా సంస్థలకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సరైన వైద్యం అందక, ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టుల కుటుంబాలు పడుతున్న అవస్థలను సీఎస్ దృష్టికి నేతలు తీసుకెళ్లారు. హెల్త్ స్కీమ్ అంశంపై జర్నలిస్టు సంఘాలతో త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. దీనికి సీఎస్ రామకృష్ణారావు సానుకూలంగా స్పందించారు. సీఎం దృష్టికి సమస్యలను తీసుకుపోతామని హామీనిచ్చారు.

## దేశంలో.. తెలుగు సినిమాదే కీలక పాత్ర : సీఎం రేవంత్‌రెడ్డి



భారతదేశ సినిమా అభివృద్ధిలో తెలుగు సినిమాదే కీలక పాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి కితాబిచ్చారు. ఇది వినోదంతో పాటు మధ్యతరగతి ప్రజలను ప్రభావితం చేస్తుందన్నారు. ఐటీ, ఫార్మాతో పాటు సినిమా ఇండస్ట్రీని కూడా ప్రభుత్వం గొప్ప పరిశ్రమగా భావిస్తోందని సీఎం చెప్పారు. చిత్రపరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లోని కోకాపేటలో అల్లు అర్జున్ 'అల్లు సినిమాస్'ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం రాత్రి ప్రారంభించారు. స్క్రీన్లను పరిశీలించి.. అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం నివాళులు అర్పించారు. ఈ ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలుగు సినిమా ఇప్పుడు హాలీవుడ్‌తో పోటీ పడుతోందన్నారు. హాలీవుడ్ సినిమాలు హైదరాబాద్‌లో షూటింగ్ చేసేస్థాయికి తీసుకెళ్లే స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కాలేజీ రోజుల్లో తాను చాలా సినిమాలు థియేటర్లలో చూశానని చెప్పారు. లారీల్లో వెళ్లి సినిమాలు చూసి తిరిగొచ్చేవాళ్లమన్నారు. ఒకప్పుడు సూపర్ స్టార్ కృష్ణ ఏడాదికి నాలుగైదు సినిమాలు తీసేవారన్నారు. ఇప్పుడు స్టార్ హీరోలంతా ఏడాకొకటి, రెండేళ్లకో సినిమా తీస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని కృష్ణానగర్ చాలా గొప్ప వ్యక్తులను ఇండస్ట్రీకి ఇచ్చిందన్న సీఎం... అల్లు అర్జున్ హాలీవుడ్ లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆయన తన టాలెంట్‌ను దేశంలో ప్రూవ్ చేసుకున్నారని చెప్పారు. హాలీవుడ్ సినిమాలతో పోటీ పడేలా ఆయన భవిష్యత్ ఉండాలని రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అవును వాళ్లు పార్టీ మారలేదు

**మొదటి పేజీ తరువాయి...**

అనర్హత పిటిషన్లను తెలంగాణ స్పీకర్ కార్యాలయం పరిష్కరించినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో అభిషేక్ మను సింఘ్వీ చేసిన వాదనలతో జస్టిస్ సంజయ్ కరోల్ బెంచ్ ఏకీభవించింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే స్పీకర్ తుది నిర్ణయం తీసుకుని.. తన తీర్పును వెలువరించినందున.. ఇక ఈ పిటిషన్లపై విచారణ జరపాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ ముగిసినట్లు వెల్లడించింది. అదే సమయంలో తెలంగాణ స్పీకర్ తన తీర్పు కాపీలను.. ఫిర్యాదుదారులకు 2 రోజుల్లో ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచించింది.



## లింగంపల్లిలో ఇఫ్తార్ విందు

**గోల్కొండ టైమ్స్, నారాయణపేట :**

రంజాన్ మాసం సందర్భంగా హిందూ–ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నారాయణపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో గురువారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నారాయణపేటకు చెందిన సలోమి ఆధ్వర్యంలో లింగంపల్లి జామియా మసీదులో ఈ కార్యక్రమం నిర్వహించారు. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాసం ముగించుకునే ముస్లిం సోదరులకు హిందూ సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం మత సామరస్యానికి మంచి ఉదాహరణగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పరస్పర స్నేహం, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా, మహిబూబ్ సాబ్, ఖాతా సాబ్, మస్జిద్ ఇమామ్ సయ్యద్ యూనిస్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## హోర్ముజ్ మూసివేయాల్సిందే

**ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తాబా ఖమేనీ**

**టెహ్రాన్ :** పశ్చిమాసియా రాజకీయ పటంలో ఇప్పుడు పెను మార్పులు సంభవిస్తున్నాయి. యుద్ధం ముదురుతున్న వేళ ఇరాన్ పగ్గాలను చేపట్టిన కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తాబా ఖమేనీ తన ఉద్దేశాలను చాలా స్పష్టంగా, అంతే కఠినంగా ప్రపంచానికి చాటి చెప్పారు. అధికారికంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన నుంచి వచ్చిన మొట్టమొదటి ప్రకటన గల్ఫ్ దేశాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ప్రకటనను గురువారం ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్‌లో చదివి వినిపించారు, అయితే ఆశ్చర్యకరంగా ఖమేనీ నేరుగా కెమెరా ముందుకు రాలేదు. యుద్ధం ప్రారంభంలోనే ఆయన గాయపడ్డారని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు వేసిన అంచనాలకు ఈ పరిణామం బలాన్ని చేకూరుస్తోంది. అయినప్పటికీ, భౌతికంగా కనిపించకపోయినా ఆయన పంపిన సందేశం మాత్రం యుద్ధం దిశగా ఇరాన్ దూకుడును ప్రదర్శిస్తోంది.

మొజ్తాబా ఖమేనీ తన తొలి ప్రకటనలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిని ప్రస్తావించడం గమనార్హం. ప్రపంచ దేశాలపై ఒత్తిడి పెంచడానికి హోర్ముజ్ జలసంధి మూసివేతను ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని ఆయన తన అధికారులకు దిశానిర్దేశం చేశారు. చమురు రవాణాలో అత్యంత కీలకమైన ఈ మార్గాన్ని మూసివేస్తే ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా కుప్పకూలే ప్రమాదం ఉందని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. ఇది కేవలం ఇజ్రాయెల్‌కు మాత్రమే కాకుండా, తమ వ్యతిరేక దేశాలకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరికగా ఉండాలని ఆయన భావిస్తున్నారు. ఈ ఎత్తుగడ గల్ఫ్ ప్రాంతంలో టెన్షన్‌ను ఒక్కసారిగా శిఖరాగ్రానికి తీసుకెళ్లింది. మరోవైపు పొరుగున ఉన్న గల్ఫ్, అరబ్ దేశాల పట్ల ఇరాన్ తన కఠిన వైఖరిని మరింత పెంచింది. తమపై ఆంక్షలు విధించినా లేదా తమ శత్రువులకు సహకరించినా ఊరుకునే ప్రసక్తి లేదని, ఆయా దేశాలపై దాడులు కొన సాగుతాయని మొజ్తాబా స్పష్టం చేశారు. ముఖ్యంగా అరబ్ దేశాల్లో తిష్టవేసిన అమెరికా సైనిక స్థావరాలను వెంటనే మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా ఉనికి ఈ ప్రాంతంలో అస్థిరతకు కారణమని, వారిని సాగనంపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇది పొరుగు దేశాల్లో ఒక రకమైన భయాందోళనలను రేకెత్తిస్తోంది, ఎందుకంటే ఇరాన్ తన మాటలను చేతల్లో చూపించడం ఇప్పటికే మొదలుపెట్టింది.



దీనికి నిదర్శనంగా గురువారం కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ దాడి గల్ఫ్ రీజియన్‌లో భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. కువైట్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, విమానాశ్రయానికి భౌతిక నష్టం వాటిల్లిందని వెల్లడించింది. డ్రోన్ల రాకను గుర్తించిన వెంటనే అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చే విషయమైనా, ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకోవడం అనేది ఇరాన్ తన నెట్‌వర్క్‌ను ఎంతలా విస్తరించిందో తెలియజేస్తోంది. ఈ ఘటనతో కువైట్ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇరాన్ దూకుడు కేవలం కువైట్ తోనే ఆగడం లేదు. బహ్రెయిన్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి సంపన్న దేశాలపై కూడా దాడులకు ఇరాన్ ప్రణాళికలు రచిస్తోంది. విదేశీ చమురు ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ద్వారా అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించాలని ఇరాన్ భావిస్తోంది. సముద్ర మార్గాల్లో ఇరాన్ అనుకూల గ్రూపులు నిరంతరం నిఘా ఉంచుతున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ పరిణామాలతో పక్కనే ఉన్న ఇరాక్ కూడా తీవ్ర అప్రమత్తత ప్రకటించింది. తమ భూభాగంపై ప్రభావం పడకుండా ఉండేందుకు ఇరాక్ ముందు జాగ్రత్తగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. యుద్ధం ఎటు దారితీస్తుందోనన్న భయంతో అందరూ ఆందోళన చెందుతున్నారు.

ముఖ్యంగా ఇరాక్ ప్రభుత్వం తన చమురు పోర్టు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం ప్రపంచ మార్కెట్‌ను కలవరపెడుతోంది. చమురు ఎగుమతులకు అంతరాయం కలిగితే అది తమ దేశ ఆర్థిక వ్యవస్థపైనే కాకుండా అంతర్జాతీయ ధరలపై కూడా ప్రభావం చూపుతుందని ఇరాక్ భావిస్తోంది. ఈ మేరకు భద్రతా పరమైన చర్యలు తీసుకుంటూ కీలక ఓడరేవులను మూసివేసింది. ఇరాన్ నుంచి వస్తున్న బెదిరింపులు కేవలం మాటలకే పరిమితం కావని, క్షేత్రస్థాయిలో దాడులు జరుగుతున్న తీరును బట్టి ఇరాక్ ఈ కఠిన నిర్ణయానికి వచ్చింది. చమురు ఉత్పత్తి కేంద్రాలపై దాడులు జరిగితే కోలుకోవడం కష్టమని ఆ దేశం భావిస్తోంది.

చమురు ధరల విషయంలో ఇరాన్ ఇవాళ ఉదయం ఇచ్చిన వార్నింగ్ ప్రపంచ దేశాల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. యుద్ధం ఇలాగే కొనసాగి, హోర్ముజ్ జలసంధిపై పట్టు బిగిస్తే త్వరలోనే చమురు బ్యారెల్ ధర 200 డాలర్లకు చేరుకుంటుందని ఇరాన్ జోస్యం చెప్పింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ భారీ ధరలను తట్టుకోవడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరింది. ప్రస్తుతం ఉన్న ధరల కంటే ఇది రెట్టింపు పైనే ఉండటంతో, రవాణా, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ తన శక్తిని చమురు అస్త్రం ద్వారా ప్రదర్శించాలని గట్టిగా నిర్ణయించుకున్నట్లు ఈ హెచ్చరికలు ప్రతిబింబిస్తున్నాయి.

మొజ్తాబా ఖమేనీ నాయకత్వంలో ఇరాన్ ఇప్పుడు మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది. ఆయన తండ్రి అయతొల్లా అలీ ఖమేనీ వారసుడిగా వచ్చిన మొజ్తాబా, తండ్రి కంటే పదునైన వ్యూహాలతో రంగంలోకి దిగారు. యుద్ధ సమయంలో గాయపడినట్లు వార్తలు వస్తున్నా, తన గొంతుకను వినిపించడం ద్వారా తానూ బరిలోనే ఉన్నానని ఆయన సంకేతాలిచ్చారు. ఇది గల్ఫ్ ప్రాంతంలో ఒక పెద్ద పోరుకు నాందిగా కనిపిస్తోంది.



## మార్పు ఇంటి నుంచే మొదలు కావాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు

**గోల్కొండ టైమ్స్, పటాన్‌చెరు :**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం పటాన్‌చెరు పట్టణంలో ర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది మహిళలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాలపై ప్రముఖులచే ఉపన్యాసాలు, బహుమతుల పంపిణీ కార్యక్రమాలు అందరిని ఉత్సాహపరిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళా విద్యావంతురాలు అయితే ఒక తరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని కోరారు. సర్వైకల్ క్యాన్సర్ విముక్తి కోసం ప్రభుత్వం అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను బాలికలతో మొదలు మహిళలందరూ వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఆడ కూతురు ఉన్నత చదువులు చదువుకోవాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్‌చెరు పట్టణంలో కేజీ నుంచి పీజీ వరకు ఆధునిక వసతులతో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు.

జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంటిల్లు నుంచి అంతరిక్షం వరకు తమ సత్తా చాటుతున్న నేటికీ గృహ హింసకు గురికావడం బాధాకరమన్నారు. మహిళల పట్ల మార్పు తమ గృహాల నుండే మొదలు కావాలని అన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల ఆర్థిక సమృద్ధికి పెద్దపీట వేస్తూ వేల కోట్ల రూపాయలు కేటాయించారని గుర్తు చేశారు.

ప్రముఖ వైద్యులు, ఎమ్మెల్యే జిఎంఆర్ కోడలు గూడెం కిరణ్మయి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా విజయం వెనుక ఎందరో మహిళల త్యాగం నెలకొని ఉందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పకుండా వేయించుకోవాలని కోరారు. అవసరమైన పక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో బాల్యం నుండే అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ కవితా రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఆర్తి, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి లు ప్రసంగించారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హోర్ముజ్ నుంచి భారత్‌కు నౌకలు

- భారత్‌కు ఇరాన్ పచ్చజెండా
- ఫలించిన కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ దౌత్యం



**న్యూఢిల్లీ :** ఎట్టకేలకు హోర్ముజ్ జలసంధి నుంచి పెద్దసంఖ్యలో భారతీయ చమురు నౌకలు వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంక్షోభం కమ్ముకున్న వేళ భారత్‌కు ఇరాన్ పచ్చజెండా ఊపింది. కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ ఇరాన్‌తో జరిపిన దౌత్యం మంచి ఫలితాలను ఇచ్చింది. ఇరాన్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా అగ్రనేతలుగా ఉన్న ప్రముఖులతో జైశంకర్ చర్చలు జరిపారు. తాజాగా ఆ దౌత్యం సత్ఫలితాన్ని ఇచ్చింది. హోర్ముజ్ జలసంధిలో తీవ్ర ఇబ్బందులు నెలకొన్న వేళ.. భారత్‌కు చెందిన నౌకలు వెళ్లేందుకు ఇరాన్ అన్ని విధాలుగా రూట్ క్లియర్ చేసింది. దీంతో 28 భారతీయ నౌకలు బయలు దేరాయి. సుమారు 778 మంది నావికులు తిరిగి ఇండియాకు రానున్నారు. ఇప్పటికే రెండు నౌకలు ముంబయికి చేరుకున్నాయి.

**చిక్కుకున్న 28 భారతీయ నౌకలు..**

28 భారతీయ నౌకలు పెర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్నాయి. నౌకలో 778 మంది నావికులు ఉన్నారు. తాజాగా హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లేందుకు ఇరాన్ అనుమతినిచ్చింది. నౌకల్లో 24 హోర్ముజ్ జలసంధి పశ్చిమ భాగంలో ఉండగా, 4 తూర్పు భాగంలో ఉన్నట్లు తెలుస్తోంది. 778 మంది నావికులతో కూడిన 28 భారతీయ నౌకలు పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకున్నాయని ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా వెల్లడించారు.

**మధ్యప్రాచ్య యుద్ధం కారణంగా..**

మధ్యప్రాచ్య యుద్ధం కారణంగా చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చితోపాటు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోతో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వీరితో చర్చించారు. అంతర్జాతీయ పెద్దలతో జరిపిన సంభాషణ సత్ఫలితాన్ని ఇచ్చాయి.

**శత్రు దేశాలకు వెళ్లే ఆయిల్ ట్యాంకర్లు నిలిపివేత..**

హోర్ముజ్ జలసంధిలో శత్రు దేశాలకు వెళ్లే ఆయిల్ ట్యాంకర్లను ప్రస్తుతం ఇరాన్ నిలిపివేసింది. అమెరికా, యూరప్, ఇజ్రాయెల్ దేశాలకు వెళ్లే నౌకలపై కఠినమైన ఆంక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు ప్రత్యేక రాయితీని మంజూరు చేసింది. మొత్తానికి జైశంకర్ జరిపిన దౌత్యం బాగా పని చేసింది.

## పారాక్వాట్ డైక్లోరైడ్‌ను నిషేధించండి

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌కు ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి**

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో :**



అనేక అనర్థాలు, ఎంతోమంది ఆత్మహత్యలకు కారణంగా మారిన 'పారాక్వాట్ డైక్లోరైడ్'అనే గడ్డిమందును నిషేధించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. ఎంపీ రవిచంద్ర ఢిల్లీలో గురువారం సాయంత్రం మంత్రి చౌహాన్‌తో సమావేశమై గడ్డిమందు (పురుగుల మందు) వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. విషపూరితమైన ఈ గడ్డిమందుకు విరుగులేదని, చుక్క మింగినా ప్రాణాలు కోల్పోవాల్సిందేనని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వైద్యులు కూడా నిర్ధారించారని మంత్రి చౌహాన్ దృష్టికి ఎంపీ రవిచంద్ర తీసుకువచ్చారు. ఈ పురుగుల మందును సుమారు 70 దేశాలు ఇప్పటికే నిషేధించాయని వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈ విషపూరిత పురుగుల మందును నిషేధించి ఆత్మహత్యలు చోటు చేసుకోకుండా వెంటనే నిర్ణయం తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## వైద్య సేవలు మరింత బలోపేతం

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- డిజిటల్ రూపంలో రోగి వైద్య చరిత్ర
- దశల వారీగా రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ వ్యవస్థ
- సంగారెడ్డిలో పైలెట్ ప్రాజెక్టు

**గోల్కొండ టైమ్స్, సంగారెడ్డి :**

రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ వ్యవస్థను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా వెల్లడించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు వివరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన, అమలుపై రాష్ట్ర, జిల్లా స్థాయి వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సంగారెడ్డి జిల్లాను డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలుకు పైలెట్ జిల్లాగా ఎంపిక చేసిన నేపథ్యంలో, ప్రాజెక్టు అమలు విధానం, ముందస్తు ఏర్పాట్లు, అవసరమైన సాంకేతిక సదుపాయాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు అమలులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని మొత్తం 64 ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు పొందేందుకు వచ్చే ప్రతి రోగికి సంబంధించిన పూర్తి ఆరోగ్య వివరాలతో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించి డిజిటల్ హెల్త్ కార్డు జారీ చేయడానికి కసరత్తు చేయాలని మంత్రి ఆరోగ్యశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంగారెడ్డి లో అమలు చేయనున్న ఈ పైలెట్ ప్రాజెక్టును అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ హెల్త్ కార్డు అమలులో సంగారెడ్డి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

**డిజిటల్ రూపంలో రోగి వైద్య చరిత్ర..**

రోగి ఆసుపత్రికి వచ్చిన మొదటి దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ఓపీ, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్, ఫార్మసీ వంటి అన్ని విభాగాల్లో రోగి వైద్య చరిత్రను డిజిటల్ రూపంలో నమోదు చేసే విధంగా అవసరమైన ఐటీ సదుపాయాలు, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మంత్రి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సూచించారు. డిజిటల్ హెల్త్ కార్డు ద్వారా రోగి పూర్తి వైద్య చరిత్ర డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటం వల్ల వైద్యులు తక్షణమే సరైన చికిత్స అందించడానికి సౌలభ్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న ఎన్‌సీడీ, కమ్యూనికేబుల్ డిసీజెస్, ఎంసిహెచ్, చైల్డ్ హెల్త్ సేవలు, క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి అవసరమైతే రిఫరల్ సిస్టమ్ ద్వారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.



Publish, printed & Owned by GOLCONDA TIMES MEDIA NETWORK, Survey of INDIA, Uppal, Hyderabad -500039, Cont: +919542605665, +918977912565, mail us: golcondatimes99@gmail.com, E-mail: admin@golcondatimes.com.